# తాపీ కార్మికుల సమ్మె విరమణ

రంపచోడవరం, ఏప్రిల్ 22 (న్యూస్‌టుడే) : కనీస వేతనాల అమలును కోరుతున్న తాపీ కార్మికులు సమ్మెను విరమించారు. కాంట్రాక్టర్లతో కుదిరిన తాత్కాలిక ఒప్పందం మేరకు వారు పై నిర్ణయాన్ని తీసుకున్నారు. కుదిరిన ఒప్పందం మేరకు అక్టోబరు నెలవరకూ రోజుకు కార్మికులకు 16 రూపాయలు, మేస్త్రీలకు 32 రూపాయలు ఇచ్చేవిధంగా నిర్ణయం జరిగినట్లు రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి శ్రీ ఎం.దుర్గాప్రసాద్ తెలిపారు. కాగా ఇదే ఒప్పందం మేరకు అక్టోబరు నుండి మార్చి వరకూ కార్మికులకు 17, మేస్త్రీలకు 33 రూపాయలు చెల్లిస్తారు.